# భగవాన్, నేనేమీ కోరను!

"పార్వతీ! ఏదో పిశాచం నిన్నావహించింది. అది ఏనాడు నిన్ను వదిలివెళుతుందో ఆనాడే నీకు వాస్తవ పరిస్థితులు అర్థమౌతాయి. అందాకా కనీసం నీ అమ్మా నాన్నల దగ్గరఉంటే మన ఈ వాతావరణాన్ని మరిచి, కొంత ప్రశాంతత పొందగలుగుతావు....ఉత్తరాలు వ్రాస్తూండు...ఎప్పుడు నీకు రావాలనిపిస్తే, అప్పుడు రావచ్చు...పిల్లలు జాగ్రత్త...నీదగ్గర ఉన్న ముప్పై రూపాయలూ ఖర్చయిపోగానే వ్రాయి. వెంటనే పంపిస్తాను డబ్బు....సిగ్నల్ ఇచ్చారు....జాగ్రత్త.... గోపీగాడు చేతులు బయటపెట్టకుండా చూసుకో..."

మెల్లిగా కదిలిన రైలువెంట నడుస్తూ చెబుతున్న విశ్వం, రైలు వేగాన్ని అందుకోటం చూసి ఆగిపోయాడు. భర్త ముఖంలోని ఆ ప్రశాంతతా, అనురాగమూ, ఆవేదనా చూస్తుంటే గుబుక్కున రైల్లో నుంచి ఉరికేద్దామనిపించింది పార్వతికి. కనుమరుగైపోయిన స్టేషను, దూరమౌతున్న ఊరు చూసి, ఉసూరుమని నిట్టూర్చింది పార్వతి. గోపీ కిటికీ దగ్గర కూర్చుని వింతగా చూస్తున్నాడు. పాప మెల్లిగా తూగు

## పుష్పము మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమీ జరుగబోవునదిన్నీ, మీ సరియైన చర్యను గురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయుతేదీ, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామాన్నూ, వెంటనే వ్రాసి పంపండి. జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీ లగాయతు 12 మాసములలోనూ మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము ఏ వ్యవహారములో మీకు జయము కలుగునో ఉద్యోగం విషయంలో మంచి చెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశ గమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీ సుఖము, సంతానము, విధివిశేషములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము మొదలగు వానిని గురించి స్పష్టముగా వూసవారీగా వ్రాసి రు. 1–25 పైకముమాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేవైనా ఉన్నయెడల శాంతిచేయు విధానము కూడా తెలుపగలము. వివరములు మా సూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా లేనిఎడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

**PT. DEV DUTT SHASTRI, RAJ JYOTSHI (A.P.W.)**
**POST BOX NO. 86, JULLUNDUR CITY.**



## అనన్య సామాన్య ప్రచారంగల తెలుగు వారపత్రిక
## ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక






# ఫార్గో
## గేస్ మేంటిల్స్



ప్రకాశవంతమైన కాంతి కొరకు
మరియు మన్నికైన ఉపయోగానికి

తయారు చేయువారు
ఫార్గో మేంటిల్ ప్రోడక్ట్సు
343-బి, హెడ్ బందర్ రోడ్,
బాంద్రా, బొంబాయి-50, ఎ.ఎస్.

TEN RPC 829


# భగవాన్, నేనేమీ కోరను!

తూంది కిటికీమీద పడుకుని.

'ఏమిటో ఇదమిత్థమని తేలని బాధ తన్నుకు వస్తోంది. ఈ ఆవేదనకు అంతెక్కడ, భగవాన్!' అనుకుంది పార్వతి, పాపను సరిగా పడుకోబెట్టి, గోపీమీద చెయ్యివేసి కూర్చుంటూ. విశ్వం మాటలు చెవుల్లో ప్రతిధ్వనిస్తున్నాయి. "ఏదో పిశాచం నిన్నావరించింది!" నిజమే! ఆ పిశాచమేదో నెలరోజుల్రకితం తన నెత్తిన ఎక్కికూర్చుంది. అది మొదలు తనేదో మారిపోయింది. విశ్వం సహనం చూపేకొద్దీ, తను రెచ్చిపోయింది. లత గాడు ఓదార్చేకొద్దీ, తను సాధించింది. చివరికి చల్లగా సాగుతున్న సంసారంలో, ఏదో అలజడి, ఏదో అశాంతి, అసంతృప్తి వీరయ తాండవం మొదలెట్టాయి.

"అమ్మాయీ! పిల్లాడు తూగుతున్నాడు..." ఎదటి కిటికీమీద కూర్చున్న ముసలిముత్తైదువ హెచ్చరికతో తుళ్లిపడింది పార్వతి. గోపీగాడు నిద్రలోకి జారుకున్నాడు. వాణ్ణి సరిగా పడుకోబెట్టి తన పరధ్యానానికి తనను నిందించుకుంది పార్వతి. మనిషి మనసుకు ఉన్నంత వేగం మరి దేనికీ లేదు. ఒక్క గడియలో, భూతభవిష్యద్వర్తమానాలను గురించి ఒక యుగానికి సరిపడగల ఆలోచనలు మనసు చేస్తుంది! కూడని ఆలోచనలను గురించే మనసుకు కూరిమి ఎక్కువ. ట్రెయిన్ వేగం అధికమై, ముందుకు సాగుతున్న కొద్దీ పార్వతి ఆలోచనలన్నీ వెనక్కు, అంతకు పదిరెట్లు వేగంగా పరిగెత్తి, నెలరోజుల్రకితం జరిగిన సంఘటన మీదికి తీసుకువెళ్లాయి ఆమెను.

శ్రావణ శుక్రవారం...ఇల్లంతా శుభ్రంగా కడిగి ముగ్గులు పెట్టింది పార్వతి. తలంటుస్నానం చేసి నోము నోచుకొంది. కాళ్లకు పసుపుతో, పదులుగా వేసుకున్న జట్టుముడితో, నుదుట కుంకుమబొట్టుతో, కొత్తనేతచీరెలో అందంగా ఉంది పార్వతి. పిల్లలిద్దర్నీ ముస్తాబు చేసింది.

హఠాత్తుగా వాకిలిముందు కారు ఆగింది. టెరిలిన్ చీర రెపరెపలాడించుకుంటూ మెడలో వజ్రాలహారం ధగధగ మెరుస్తూంటే, హేండ్ బాగ్ విలాసంగా ఊపుకుంటూ వస్తున్న వనితను ముందు పోల్చుకోలేకపోయింది పార్వతి.

"అదేమిటే, పార్వతీ! అలా చూస్తావ్! దెయ్యాన్ని కాదులే!" నవ్వుతూ హేండ్‌బాగ్‌లోనుంచి కుంకుమ భరిణె తీసింది సరోజ.

"ఎంతలా మారిపోయావు, సరోజా!" పార్వతి ఆశ్చర్యంనుంచి తేరుకుంటూ చాప పరిచింది. తనతో బాటు చదువుకునే రోజుల్లో సన్నగా పుల్లలా ఉండే సరోజ, ఆంబీప్లా తయారయింది!

"కూర్చోటానికి టైం లేదోయ్, పార్వతీ! ఇంకా బోలెడన్ని ఇళ్లు తిరగాలి! శ్రావణ శుక్రవారం వరలక్ష్మీదేవికి హారతి ఇస్తున్నాము. తప్పక పేరంటానికి రావాలి సుమా!"

"అలాగే!"

"అరె మర్చిపోయాము! మేమీమధ్య ఇల్లు మారాం!" వెడుతున్నదల్లా వెనక్కు వచ్చింది సరోజ.

ఎవరి కష్టసుఖాలు వారివి. అనుభవించే శక్తి ఉండవచ్చు. లేకపోవచ్చు. కాని సమాధానపడి, బతికే శక్తి మాత్రం అందరికీ అంతో ఇంతో ఉంటుంది, ఉండకపోతే ప్రపంచం ఇంత కాలం మన గలిగి ఉండేది కాదు. ఒండొరులతో పోల్చుకొన్నప్పుడే జీవితం దుర్భరం అవుతుంది.

"ఎక్కడేమిటి.?"

"రింగ్‌రోడ్‌లో. బంగళా కొన్నాం. బంగళా గేటు మీదే మావారి పేరూ, నాపేరూ చెక్కి ఉంటాయిలే. ఆ ప్రాంతంలో ఎవర్ని అడిగినా చెబుతారు. మరి వస్తా! తప్పక రావాలి సుమా!" కారు వెళ్లిపోయింది. పార్వతి విస్మయంగా చూస్తూ నిల్చుండిపోయింది. తనతోబాటు స్కూల్‌ఫైనల్‌వరకూ చదువుకున్న సరోజ, హైస్కూలు టీచరు కూతురుగా పుట్టి, పదిమంది పిల్లలవడుమ ఏ ముద్దూ ముచ్చటా తీరకుండా పెరిగిన సరోజ, ఈనాడెంత ఐశ్వర్యంలో మునిగి తేలుతూంది! అందుకే అంటారు పెద్దలు—'అదృష్టం ఒకరి సొత్తు కాదు' అని.

"అదేమిటి, పార్వతీ! నీలో నువ్వే మాట్లాడు కుంటున్నావు?" అంటున్న భర్త మాటలతో గాభరా పడింది పార్వతి.

"ఉన్నవిలా పగటికలలు కనటంలో మీ ఆడవాళ్ళు సిద్ధహస్తులు!" విశ్వం నవ్వుతో శ్రుతి కలిపింది పార్వతి.

పేరంటానికి బయలుదేరిన పార్వతి ఎంత హుషారుగా ఉందో, పేరంటంనుంచి తిరిగి వచ్చాక ఆమెలో అంత నిస్పృహ చోటుచేసుకుంది. మరీ మరీ, వద్దన్నా సరోజ ఐశ్వర్యం, సరోజ బంగళా, సరోజ మాటలూ గుర్తుకు వస్తున్నాయి. మూడు గదులూ, చిన్న వరండాతో ఉండే తన ఇల్లు సరోజ బంగళాతో పోల్చుకుంటే, చిన్న బొమ్మరిల్లులాకూడా లేదు! తమ ఇల్లంతా కలిసి సరోజావాళ్ల బెడ్‌రూమంత లేదు!

"అయ్యయ్యో! అంత చిన్నఇల్లుకు ముప్ఫై రూపాయలు బాడుగా? ఎంత దండుగ, పార్వతీ! శుభ్రంగా ఓ బంగళా కొనెయ్యకూడదూ మీరు? ఈ బాడుగ ళ్ళ బెడద పడలేకే, లక్షా ఇరవైవేలుపెట్టి ఈ బంగళా కొనేశాం మేము!" బంగళా అంతా చూపిస్తూ సరోజ అంది.

'తన భర్త గుమాస్తా అని సరోజకు తెలుసు. తనకు బంగళాకొనే తాహతు లేదనీ ఆమెకు తెలుసు, కానీ అలాటి సలహా ఇవ్వటంలో, అతిశయం వెల్లడించు కొంటూంది. తనను కించపరుస్తూంది కూడా!' అను కుంది పార్వతి.

"ఇలాటి నేతచీరెలు కట్టుకుని నువ్వెలా భరిస్తావో గానీ, పార్వతీ, మావారు మోజుపడి ఆమధ్య ఓ నేత చీర నలభై రూపాయలు పెట్టి తెచ్చారు. అరగంట సేపు ఒంటిమీద ఉంచుకోలేకపోయానంటే నమ్మ! వెధవ నేతలు! ఒంటికి అతుక్కుపోయి నానాగలీజుగా ఉంటాయి!" సరోజ మరోసారి పార్వతివేపు నిశితంగా చూస్తూ అంది.

"కాకున్నా గొర్రెతోక ఆదాయాల ఉద్యోగాలు, పార్వతీ, ఇవి! తండ్రి గుమాస్తా, కొడుకు గుమాస్తా, ఇలా తరతరాలు సాగిపోవలసిందే! అందుకే మావారు చేస్తూండిన హెల్తాఫీసరు ఉద్యోగానికి తతపోరి రాజీనామా ఇప్పించాను. అప్పు తెచ్చి పెట్టుబడి పెట్టి వ్యాపారంలోకి వారు దిగేందుకు ప్రోత్సాహపరిచింది నేను! నువ్వే చెప్పు, పార్వతీ! ఆ హెల్తాఫీసరు ఉద్యోగంలోనే ఉండిఉంటే ఈ జన్మలో కాదుకదా, మరో నాలుగు జన్మలు వెళ్లాకయినా మేమిలాటి బంగళా కొనగల మంటావా?"

పార్వతిఏమంటుంది? సరోజ మాటల్లో అతిశయంతోబాటు నిజమూ దాగి ఉంది! నిజమే మరి! ఇప్పుడు విశ్వం గుమాస్తా! ఎప్పుడో ప్రమోషన్ వస్తుందని ఆశ. వస్తుందో చస్తుందో ఎవరికెరుక? వస్తున్న మాట ఎనభై రూపాయలూ సరిపోతున్నాయి. సరోజ అన్నట్లు గోపీకూడా తండ్రిలానే ఇలాగే.....? ఆభావం రాగానే భయంతో కంపించిపోయింది పార్వతి. భయంతోబాటు, విశ్వంకూడా సరోజ భర్తలా ఉద్యోగానికి రాజీనామా ఇచ్చి, వ్యాపారంలోకి దిగితే? అనే భావం కూడా లీలగా మెదిలింది!

"పేరంటం పూర్తి అయిందా, పార్వతీ?" అన్నాడు విశ్వం.

"ఊఁ!" నిర్లిప్తంగా జవాబిచ్చింది పార్వతి.

"అలా ఉన్నావు? మీ స్నేహితురాలు సరిగ్గా మర్యాద చెయ్యలేదా?" ఉసూరుమంటున్న పార్వతి వేపు నిశితంగా చూస్తూ అడిగాడు విశ్వం.

"ఎందుకు లేదు? ఇదిగో తాంబూలంలో పెట్టి, నాకు ప్రత్యేకంగా ఈ బుట్టలో కమలాలూ, ఆపిల్సూ, అరటిపళ్లూ....."

"స్టాప్! ఫుల్‌స్టాప్, పార్వతీ! ఇన్ని రకాలూ నీకే ఇచ్చిందా? అందరికీనా?"

"ఏమో అదంతా నాకు తెలీదు. కానీ ఎందరికిచ్చినా తరగని ఐశ్వర్యం, అదృష్టం ఆమెది!" చీరె మార్చుకోవటానికి లోపలికి వెళుతున్న పార్వతి నలాగే చూస్తూండి పోయాడు విశ్వం.

"వెయ్యిన్నీ ఒక్క తెల్ల కమలాలతో వరలక్ష్మికి పూజ చేయించింది! పెద్ద మంటపం, పాలవెల్లి, బల్బు తోరణం, కళ్లు చెదిరేలా ఉంది! ప్రత్యేకం తెల్ల కమలాలు మద్రాస్‌నుంచి తెప్పించాడట వాళ్లాయన!" చీరె మార్చుకుని బయటికి వస్తూనే అంది పార్వతి.

"ఊఁ!"

సరోజను గురించి అలా చెబుతూనే ఉంది పార్వతి. పిల్లలు భోజనాలు చేసి పడుకుని నిద్రపోయారు.

"ఏమండీ!" మెల్లిగా పిలిచింది పార్వతి.

"ఏమిటండీ?" అన్నాడు విశ్వం నవ్వుతూ.

"మీరుకూడా ఉద్యోగానికి రాజీనామా ఇచ్చేసి, ఏదేనా వ్యాపారంలోకి దిగకూడదూ?"

ఆశ్చర్యంగా క్షణకాలం రెప్పపాటు లేకుండా చూశాడు విశ్వం.

"అలా చూస్తారేం? మీరే ఆలోచించండి. మీలానే మన గోపీ కూడా ఓ గుమాస్తా అవుతాడు.

పవని నిర్మల ప్రభావతి





శుభవార్త

డాక్టర్లకు సాధ్యంగాక వదలి వేయబడిన అన్ని వ్యాధులకు చికిత్స చేయబడును.

మధుమేహము, రక్తపు పోటు, కుష్ఠు బొల్లి, కేన్సర్. క్షయ. సంతానము లేనివారు గూడ శ్రీ యోగిగారి చికిత్సవలన సంపూర్ణఫలమును బడయగలరు

కావలసినవారికి కాయకల్ప చికిత్స చేయబడును ఈ చికిత్సవల్ల దేహములో వున్న వ్యాధులు తొలగిపోవుటయేగాక నూతన యవ్వనము కలుగును వివరములు కోరువారు పోస్టు ఖర్చులకు ఒక రూపాయి పంపవలయును

శ్రీ యోగాశ్రమము,
పి ఓ పెదవాల్తేరు, విశాఖపటణము

# ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక

# పరాభవ దీపావళి కథల పోటీ

## 2,500 రూపాయల బహుమతులు

ప్రతి సంవత్సరమూ దీపావళి సందర్భంలో మా ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక కథల పోటీ నిర్వహిస్తున్నది.

**విశ్వావసు దీపావళికి నిర్వహించిన కథల పోటీలో 2,000 రూపాయల బహుమతులు ఇచ్చాము రచయితలకు. రచయిత్రులకు ఇతోధికమైన ప్రోత్సాహం ఇచ్చే నిమిత్తం ఈ ఏడాది దీపావళి పోటీకి 2,500 రూపాయల బహుమతులు ఇవ్వడానికి నిశ్చయించాము.**

రచయితలు, రచయిత్రులు ఈ అవకాశం వినియోగించుకొంటారని, పాఠకులకు ఉత్తమమైన కథలు అందజేయాలనే మా ఆశయం విజయవంతంగా నెరవేరడానికి తోడ్పడాలని కోరుతున్నాము.

**మొదటి బహుమతి : 1,000**
**రెండవ బహుమతి : 700**
**మూడవ బహుమతి : 500**

## రెండు కన్సొలేషన్ బహుమతులు: చెరొక 150

**దీపావళి కథల పోటీ నిబంధనలు :**

1. ఇతివృత్తం ఆంధ్రుల జీవితానికి సంబంధించినదై ఉండాలి.
2. స్వీయరచనలే కాని అనువాదాలు పంపరాదు.
3. రచన పాపులాపు సైజులో 12 పేజీలకు మించరాదు.
4. సిరాతో కాగితానికి ఒక పక్కన వ్రాయాలి.
5. బహుమతి పొందని కథలలో యోగ్యమైనవి ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలో ప్రచురించే హక్కు మాకు ఉన్నది.
6. పోటీకి రచన పంపేటప్పుడు కవరు మీద 'దీపావళి కథల పోటీకి' అని స్పష్టంగా వ్రాయాలి.
7. పోటీకి పంపిన కథలు ఏ సందర్భంలోనూ తిప్పి పంపబడవు.
8. రచనలను 'ఎడిటర్, ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక, ఎక్స్‌ప్రెస్ ఎస్టేట్స్, మద్రాసు -2' కు పంపాలి.

**బహుమతి పొందిన కథలను ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక దీపావళి ప్రత్యేక సంచికలో ప్రచురించగలము**

| | |
|---|---|
| **పరాభవ దీపావళికథల పోటీకి రచనలు మాకు చేర వలసిన ఆఖరి తేదీ** | **1966 ఆగస్టు 31** |


# భగవాన్, నేనేమీ కోరను!

ఏనాటికీ మన ఆర్థిక సౌకర్యాలిలాగే ఉంటాయి. అవునా?"

విశ్వానికంతా అర్థమయింది. గాఢంగా నిట్టూర్చాడు.

"అదా నీ భయం! మా తాతగారు వెంకటగిరి మహారాజా దగ్గిర దివాన్‌జీగా పని చేస్తూండేవారుట! లంకంత ఇళ్లుతో, తోటలతో ఆ కాలంలో అపర కుబేరుడులా వెలిగిపోయేవారట! కాని సంస్థానాలు మట్టిపాలయ్యాక ఆయన మా నాన్నగారికిచ్చిన ఈనామేమిటో నీకు గుర్తుందా? పౌరోహిత్యం! చిల్లిగవ్వ ఆస్తి చేతిలో లేకుండా, కేవలం వేదాన్ని నమ్ముకుని, అమ్ముకుని మా నాన్నగారు గౌరవంగా బ్రతకలేదా? నన్నింత మనిషిగా నలుగురిలో భుక్తికీ, పరువు ప్రతిష్ఠలకూ లోపం లేకుండా బ్రతకగల వ్యక్తిగా తయారు చెయ్యలేదా? నీలానే మా అమ్మ ఆలోచించి ఉంటే, అదే నిజమయితే, నేను కూడా ఈనాడు మా నాన్నగారిలాకే, ఏ వివాహానికో, ఆబ్దికానికో హాజరయి మంత్రాలు వల్లిస్తూండేవాణ్ణి కాదా?"

విశ్వం అలా చెబుతూంటే సమాధానం తోచలేదు పార్వతికి.

"పిచ్చిపార్వతీ! ఎవరి అదృష్టం వాళ్లది! మన గోపీ సుమాస్తాయే అవుతాడో, గవర్నరే అవుతాడో నిర్ణయించవలసింది మనం కాదు; భగవంతుడు! మనకున్న దానిలో మన బిడ్డల అభివృద్ధి కాంక్షించాలేగాని, వెర్రిమొర్రి గొప్పల కోసం, ఉన్న పరిస్థితులను తారుమారు చేసుకోవటం వెర్రితనం!"

పార్వతికి ఈ జవాబేమీ రుచించలేదు.

"అలా అని చేతులు ముడుచుకు కూర్చుందామా?" అంది కోపంగా.

"ఏంచెయ్యమంటావో చెప్పు?" అసహనంగా అరిచాడు విశ్వం.

"ముందీ ఉద్యోగానికి రాజీనామా ఇచ్చెయ్యండి."

"తరవాత తలో జోలె పుచ్చుకుందామా?" కోపంగా అన్నాడు విశ్వం.

"వ్యాపారంలోకి దిగుదాం."

"పార్వతీ! నీ కెలా చెప్పాలో నా కర్థంకావటం లేదు. వ్యాపారమనేది తమాషా విషయం కాదు. ఎంతోమంది డిగ్రీలు పుచ్చుకుని ఉద్యోగాలు దొరక్క యాతన పడుతున్న ఈ రోజుల్లో ఉన్న ఉద్యోగానికి రాజీనామా ఇమ్మనే వెర్రిబాగుల మనిషిని నిన్నొక్కర్తెనే చూస్తున్నాను. వ్యాపారం చెయ్యాలంటే వేల సంఖ్యలో పెట్టుబడి కావాలి. వ్యాపారం సరళంగా సాగి లాభాలు బాగా వచ్చే వరకూ భుక్తి జరుగుతూండాలి. ఇన్నీ ఉన్నా ఒక్కోసారి పూర్తిగా మునిగి బికారు లవుతుంటారు కొందరు."

"మీ రెన్నైనా చెప్పండి. సరోజ మొగుడేం మీ కంటే తెలివిగలవాడా?"

"సరోజ! సరోజ! సరోజ! అస్తమానం అదే స్మరణా? సరోజతో నిన్ను నువ్వు పోల్చుకోవడంవల్లే ఇంత అనర్థం వచ్చింది! ఒకరితో పోటీ ఎందుకు? మన కిప్పు డేం తక్కువయిందని? వెర్రి ఆలోచనలు

చెయ్యక వడుకో."

ఇక వాదన కాస్కారం లేకుండా విశ్వం కోపంగా దుప్పటి ముసుగుతన్నాడు.

కానీ పార్వతి మనస్సులో సన్నని మేఘ శకలంలా ప్రవేశించిన ఆ భావం పీఠం వేసుకు కూర్చుని రోజులు దొర్లుతున్నకొద్దీ పెరిగి పెద్దదౌతూంది.

"మనం సరదాగా సినిమాకు వెళదాం, పార్వతీ!" అంటాడు విశ్వం.

"వెధవ రోడ్లూ, వెధవ రిక్షాలూ. నే రాలేను!"

"సుమారు ఆరేళ్ళుగా ఈ వెధవ రోడ్లమీదే, వెధవ రిక్షాల్లోనే వెడుతున్నాం. ఈ రోజు కొత్తగా కార్లు వస్తాయా?"

"కారు! హుం! ఆ పేరు ఉచ్చరించేపాటి అదృష్టం కూడానా నా బతుక్కి!"

అలాటి వాగ్బాణాల తరవాత మౌనం ఇష్టారాజ్యం చేస్తుంది.

"బాబిగాడి బట్ట లలా మాసి ఉన్నాయేం?" అని విశ్వం అనగానే, "వాడి కేతంగా ఓ వంద జతలున్నాయా ఏమిటే, రోజూ ఇస్త్రీ బట్టలు తొడగటానికి? వాడికి తనో గుమాస్తాగారి కొడుకునని తెలియక పోవచ్చుగానీ, నాకు తెలుసు!"

ఇలాటి సంభాషణలతో వాతావరణం కలుషితమై పోయింది.

"అలా ఎందు కన్నానా?" అని విశ్వం మొహంలో మార్పులు చూసి పశ్చాత్తాప పడుతుందేగానీ; ఎప్పటి కప్పుడు హృదయంలో గూడు కట్టుకుని ఉన్న అసంతృప్తి పెదవులను వారించటం లేదు. తన మాట విని భర్త భారీఎత్తున డబ్బు గడించే మార్గం అన్వేషించటం లేదని ఆక్కసు, సరోజ ముందు తన దర్పం చూపించు కోవాలనే ప్రగాఢ కాంక్ష పార్వతిని నిలవనీయటం లేదు. ఆ అసంతృప్తి ఆమెను నిలువెల్లా దహించివేస్తూంది. ఇంట్లో పరిచితమైన పాతర సామానులు మొదలు భర్త వరకూ ఆమె కన్నీ హీనంగా, దుర్భరంగా గోచరిస్తు న్నాయి.

"కొన్ని రోజు లలా మా పుట్టింటికి వెళ్ళాలని ఉంది." పొడిగా అంది పార్వతి, అలా బెదిరింపుగానేనా విశ్వంలో మార్పు తేవచ్చుననే ఉద్దేశ్యంతో.

"నేనూ అదే అనుకుంటున్నాను, పార్వతీ! కొంత కాలం ఈ వాతావరణంనుంచి నిన్ను మార్చటమే మంచి దనిపిస్తూంది" అన్నాడు విశ్వం. తొణుకు బెణుకు లేకుండా భర్త ఇచ్చిన సమాధానానికి ఊరటకంటే అశాంతే చెలరేగిందు పార్వతిలో. అయినా ఇకమాట వెనక్కి తీసుకునే సాహసం లేకపోయింది. వెంటనే బయలుదేరింది పిల్లల్ని తీసుకుని.

"నెల్లూర్!" పెట్టెలో ఎవరో గావుకేక పెట్టారు. ఆలోచనలకు స్వస్తిచెప్పి గబగబా గోపీని లేపి సామాను సర్ది, పాపను ఎత్తుకుంది పార్వతి.

• • •

"నువ్వు వచ్చి వారం రోజు లైందని తెలిసిందేగానీ, మాచివద్దామని ఏ రోజు కా రోజు ప్రయాణమవుతు న్నానే, పార్వతీ! ఏదీ, తెమిలి చస్తేనా? పిల్లలూ చాకిరీ సరి పోతూంది. ఇవి చాం వస్తుల్లు మా అత్తగారికి రోగం! చెయ్యలేక చస్తున్నా ననుకో! కరువులో అధిక మాస మని రెండేళ్ళుగా మా ఆడబిడ్డ భర్తగారికి ఇక్కడే

బువ్వ

ఫోటో—టి. చిత్ర (మద్రాసు-14)

ఉద్యోగముయింది. ఆవిడా, ఇద్దరు పిల్లలూ, ఆయనా అంతా మా ఇంట్లోనే ఉంటున్నారు.''

అన్నపూర్ణ వస్తూనే తన సొద వెళ్లబోసుకుంది. స్నేహితురాలిని సాదరంగా ఆహ్వానించింది పార్వతి.

''అలా బలహీనంగా ఉన్నావేమిటే, పార్వతీ? మళ్లీ నెల తప్పిందా ఏమిటి?'' అన్నపూర్ణ పార్వతిని పరీక్షగా చూస్తూ అడిగింది.

''ఇంకా నయం, ఆ ఖర్మకూడా దా...చలేదు! ఈ జన్మకు ఇక నెల తప్పే బాధ లేకుండా మా వారు వేసక్టమీ చేయించుకున్నారు!'' అంది పార్వతి.

''మాంచిపని చేశారు! మాలా నాలుగేళ్ళకు ముగ్గుర్ని కనిపారెయ్యకుండా!'' ఈసడింపుగా అన్నది అన్నపూర్ణ.

''నీకు?'' పార్వతి ఆశ్చర్యంగా అడిగింది.

''ఆ! నాకు ప్రతి సంవత్సరన్నరకూ కాన్పే! ముగ్గురు పోయారు. ముగ్గు రున్నారు. ఇక ఎంతమంది పుడతారో తెలియదు!'' అంది అన్నపూర్ణ దాదాపు కళ్లనీళ్ళు పెట్టుకుంటూ.

చిగుళ్లు తొడిగే జీవి

ఫోటో— బ్రహ్మదేవ్ (డెహరాడూన్)

''అదేమిటే అన్నపూర్ణా! నువ్వూ బలహీనంగా ఉన్నావు.'' పార్వతి మాట పూర్తిచేసింది అన్నపూర్ణ.

''ఆదాయమూ తక్కువే. ఇల్లు చిన్నది. ఇంట్లో బోలెడంతమంది బలగం!''

''మీ దంపతులు మాట్లాడుకుని ఎవరో ఒకరు ఆపరేషన్ చేయించుకోగూడదూ?'' అంది పార్వతి సలహా జోడిస్తూ.

''ఎందుకు చేయించుకో గూడదు? కానీ అందరూ నీ లాంటి అదృష్టవంతులే ఉంటా రంటావా?'' అన్నపూర్ణ ముఖంలో అగ్గాయ కొట్టవచ్చినట్లు కనిపించింది పార్వతికి. క్షణకాలం ఆశ్చర్య పోయింది. తను అదృష్టవంతురాలా? ఏ విషయంలో?

అన్నపూర్ణ పార్వతి ఆలోచనలను గురించి పట్టించుకోలేదు. అలాగే చెప్పుకుపోతాంది.

''ఇద్దరు పిల్లలు పుట్టగానే మీ వారు చూడు ఎంచక్కా ఆపరేషన్ చేయించుకున్నారో! మావా రలా కాదే! తను వేసక్టమీ చేయించుకుంటే, తిరిగి నాకు

# భగవాన్, నేనేమీ కోరను!

ఒకవేళ (నా ఖర్మలే!) గర్భం వస్తే, తను అవమానం పాలు కావలసి ఉంటుందేమోనని భయమట. అదీగాక వేసక్టమీ చేయించుకుంటే పురుషులు బలహీనులై ఎందుకూ పనికి రాకుండా పోతారని ఎవరో ప్రబుద్ధులు ఈయనగారితో చెప్పారట!''

''మూర్ఖులు!''

''ఎవరు? చెప్పినవాళ్లు కాదు... న న్నడిగితే విని ఆ గాలి కబుర్లు నిజమని నమ్మేవాళ్లు మూర్ఖు లంటాను!''

''పోనీ, నువ్వే ఆపరేషన్ చేయించుకోలేక పోయావ్ ఈ గొడవకంటే?''

''కానీ, అందుకూ ఒప్పుకోరుగా? నేను ఆపరేషన్ చేయించుకుంటే ఆరు నెలల వరకూ మంచం దిగకూడదేమోనని శంక! ఈ లోగా ఇల్లెలా జరగాలి? అని ప్రశ్న. తీరా ఈయనగారిని ఒప్పించగలిగానా, మంచంలో ఉండే మా అత్తగారు, ఇంట్లో ఉన్న ఆడబిడ్డ అడ్డం పడతారు నానా గోలా చేస్తూ. దానితో మతిపోయి 'మైసారి చూద్దాంలే!' అనడం ఈయనగారికి పరిపాటి అయిపోయింది. ప్రతిసారి కనడం నాకూ అలవాటయి పోయింది! పార్వతీ! ఎవర్ని అనుకుని ఏం ప్రయోజనం చెప్పు? నా ఖర్మ! నేను రోజుకు వెయ్యి మార్లు అనుకుంటుంటాను, 'మా పార్వతి అదృష్టవంతురాలు!' అని.

''చిన్న సంసారం, వివేకవంతుడయిన భర్త, ఆదాయానికి తగ్గ పరిమిత కుటుంబం, అత్తలూ, ఆడబిడ్డలూ, సాధింపులూ, బాధలూ లేని స్వర్గం నీది!''

చాలాసేపు కూర్చుని కబుర్లు చెప్పి వెళ్లిపోయింది అన్నపూర్ణ. అన్నపూర్ణ వెళ్లిపోయాక ఎంతసేపో అలాగే కూర్చుండిపోయింది పార్వతి, అన్నపూర్ణ మాటలు మరీ మరీ చెవుల్లో ప్రతిధ్వనించాయి. ''చిన్న సంసారం, వివేకవంతుడయిన భర్త, ఆదాయానికి తగ్గ పరిమిత కుటుంబం, అత్తలూ, ఆడబిడ్డలూ, సాధింపులూ, బాధలూ లేని స్వర్గం నీది!''

అవునేమో! తన భర్తే అన్నపూర్ణ భర్తలాంటివాడయింటే? అమ్మయ్యో, ఇంకేమైనా ఉందా? అసలు తనకూ కుటుంబ నియంత్రణాన్ని గురించి ఎన్నో సందేహాలుఉండేవి! అందుకే పాప కాన్పుకు ముందు తనను హాస్పిటల్లో చేర్చి, ''ఈ కాన్పు కాగానే నేనువేసక్టమీ చేయించుకుంటాను, పార్వతీ!'' అన్నాడు విశ్వం ఆరోజు.

''వద్దండీ! నా కేమిటో భయం. పోనీ, నేనే ఆపరేషన్ చేయించుకుంటాలెండి!'' అంది పార్వతి తను విన్న పుకార్ల సందేహాలతో.

''అదే, పార్వతీ, మీ ఆడవాళ్లతో వచ్చిన చిక్కు! పురుషుడికి సర్వస్వం అర్పించుకుంటారు. అంతటితో ఆగక అతడి కాలిలో ముల్లు గుచ్చుకుంటుందేమో నన్న భయంతో ముందుగానే మీ కన్ను పొడుచుకోవటానికి సిద్ధపడతారు! అయితేనేం? స్త్రీలో మూర్తీభవించి ఉన్న ఈ త్యాగాన్ని పురుషులు గుర్తిస్తున్నారా? లేదు! అతడి స్వార్థం అతడిది! అతడి సుఖం అతడిది! స్త్రీలు నవమాసాలూ మోసి, ప్రాణాంతకమైన బాధ ఓర్చుకుని పిల్లలను అందిస్తే, ఎత్తుకు ముద్దాడుతూ 'వీళ్లు నా పిల్లలు! అంటూ రొమ్ము విరుచుకు పదిమందికి చూపే పురుషుడు, అంత స్వార్థత్యాగం చేసే ఇల్లాలి కోసం కాస్త బాధనూ, కాసంత కోతనూ భరించలేడూ? ఎందుకు భరించకూడదు? అస లామాత్రం బాధ కూడా తను పడకుండా తప్పించుకోవటానికే రకరకాల కారణాలూ, సందేహాలూ వలలా చేసి చూపిస్తున్నాడు! 'ఎలాగూ అంత కష్టపడి పిల్లల్ని కంటూనే ఉన్నారు, ఈ కాస్త బాధా మీరే అనుభవించండి' అంటూ తియ్యగా చెప్పి మీ ఆపరేషన్‌కు మిమ్మల్నే ప్రోత్సహిస్తున్నాడు.''

విశ్వం అలా ఉద్రిక్తంగా చెబుతూఉంటే పార్వతికి ఎనలేని అనురాగం ముంచుకు వచ్చింది. ''మీలాటి వాళ్లు వంద కొక్క మనిషి ఉన్న స్త్రీ జాతి ఇంకా అభివృద్ధిలోకి వచ్చేది కాదూ?'' అంది ప్రేమగా చూస్తూ.

''ఒక జాతిని ఉద్ధరించగల శక్తీ, మరో జాతికి బోధించి ఆచరించచేయగల అర్హతా, ఆర్థిక స్తోమతా కూడా నాకు లేవు! ముందు నన్ను నేను సంస్కరించుకోనీ, చాలు!'' అన్నాడు నవ్వుతూ విశ్వం.

ఆ నాటి భర్త మాటలు తలుచుకుంటూంటే ఒళ్లు పులకరించింది పార్వతికి. అన్నపూర్ణ భర్త ఎంత మూర్ఖుడు! తన భర్త ఎంత ఉత్తముడు! రెండు వందల రూపాయలు సంపాదించే అన్నపూర్ణ భర్త! ఇంట్లో ఎంత రద్దీ? ఎంత బాధ? ఎంత అసంతృప్తి? ఎంత ఆవేదన? తన ఇంట్లోనా? ఇద్దరు పిల్లలు! ఉత్తముడైన భర్త, తను! స్వర్గం కాక మరేమిటి?

వారం రోజులుగా క దరని శాంతి, నెలరోజుల క్రితం మాయమైన ప్రశాంతత ఏదో అనిర్వచనీయమైన ఆనందంతోబాటు వచ్చి పార్వతి హృదయంలో చోటు చేసుకున్నాయి.

''ఆయన ఒక్కరు వంట చేసుకుంటూ ఇబ్బంది పడుతూంటారమ్మా! నేను త్వరగా వెళ్లాలి!'' అంది పార్వతి తల్లితో మరునాడు.

''అదేమిటే? మొన్న ఓ నెలరోజు లుంటానన్నావ్! ఈ లోగా...''

''ఊహూ! నీకు తెలీదులే,అమ్మా!'' అంది నవ్వుతూ పార్వతి.

''అవునే! నాకు తెలీదు ఈ కాలపు పిల్లల వైఖర్లు!'' రుసరుసలాడుతూ వెళ్లిపోయిం దావిడ. పార్వతి చిన్నగా నవ్వుకుంది.

ఊరికి వెళ్ళేముందు రోజు స్నేహితురాలు కమల ఇంటికి వెళ్లింది పార్వతి. కమల భర్త చిన్న మెకానిక్. ఏదో కంపెనీలో ఏనభై రూపాయలు సంపాదిస్తున్నాడు.

కమల సాదరంగా ఆహ్వానించింది. రెండే రెండు గదులు. బాత్‌రూం లేదు. వరండాగానీ, పెరడుగానీ ఏమీ లేవు.

''ఏమనుకుంటున్నావో,పార్వతీ! ఇదే మా ఇల్లు. ఇదే అతిథుల గది, ఆఫీసుగది, ప్లస్ బెడ్‌రూమ్. ఇదే వంటిల్లు, భోజనాల గది ఎండ్ బాత్‌రూం వగైరా వగైరా! ఆ పెద్ద అలమార్లలో పెట్టెలూ, సామాన్లు వగైరా పెట్టుకుంటాం. ఒక్కోసారి మా పిల్లల ఆట ప్రదేశాలు కూడా అలమార్లే! ఏం చెయ్యమంటావ్ చెప్పు? ఈ ఇంటికే పాతిక రూపాయలు బాడుగ! మా శక్తికి మించినది. ఇక ఏభై అయిదు రూపాయల్తో

అప్పు లేకుండా సంసారం సాగాలంటే మా పరిస్థితి నువ్వు ఊహించుకో, పార్వతీ!'' అరమర లేకుండా చెప్పింది కమల.

పార్వతి కెవరో నెత్తిన కొట్టినట్లయింది! 'ఏభై అయిదు రూపాయలు! ఇద్దరు పిల్లలు! ఇద్దరు పెద్దలు! భగవాన్! తన పరిస్థితి ఇంతకంటే ఎంతో మెరుగ్గా ఉంది! అయినా తనెంత అసంతృప్తి పడుతూంది! ఛీ! తను ఆడదా? రాక్షసా? ఎన్ని విధాలుగా భర్తను అవమానించింది? హింసించింది మాటలతో! తన కంటే తక్కువ స్థితిలో రకరకాల బాధలతో బతికే ఎన్ని సంసారా లున్నాయి? వాళ్లంతా తనలానే అసంతృప్తితో బాధపడుతున్నారా?'

''సరోజ అక్కడే ఉందటకదూ? మీ ఇంటికి ఎప్పుడేనా వచ్చిందా?'' కమల ప్రశ్నతో తుళ్లిపడింది పార్వతి.

''ఆఁ! ఒకటి రెండు మార్లు వచ్చింది. నేనూ ఓసారి వాళ్లింటికి వెళ్లాను. మనిషి చాలా మారిపోయింది. కానీ స్త్రీ వీటన్నింటికంటే ఎక్కువగా కోరే భర్త అనురాగమే తక్కువ!'

''నిజం?'' ఆశ్చర్యంగా అడిగింది పార్వతి.

''అబద్ధం చెప్పవలసిన అవసరం నాకు లేదు, పార్వతీ! సరోజ భర్తకు ధనంతోపాటు దుర్వ్యసనాలూ హెచ్చా యట! అస్తమానం నైట్‌క్లబ్బుల్లో, తప్పిస్తే వేశ్యాగృహాల్లోనే ఉంటాడట! ఒక్కోసారి తన కంటికి నచ్చిన అమ్మాయిని ఇంటికే పిలుచుకు వస్తాడట సిగ్గులేకుండా!''

''సరోజ ఇవన్నీ సహిస్తూందా?''

''సహించకేం చేస్తుంది? డబ్బుతో దాని నోరు మూయించాడు. ఇంకా నోరెత్తితే హంటర్‌తో చావ గొడతాడట!''

''ఇవన్నీ నీ కెవరు చెప్పారు, కమలా?'' విస్మయంగా అడిగింది పార్వతి.

''ఎవరేనా చెబితే నమ్మేదాన్ని కాదు. ఈ మధ్య ఓ ఉత్తరం వ్రాసింది దది! చూపిస్తాను ఉండు!'' కమల లేచివెళ్లి ఓ కవరు తెచ్చింది.

కాస్సేపు. ఆ తరవాత ఆ ముక్కే పైకి అన్నాడు.

''ఓ! అదంతా ఓ పెద్ద కథలెండి. తరవాత చెబుతాను!'' అంది పార్వతి భర్త స్వయంపాకంతో చిందర వందరగా తయారయిన వంట ఇంటిని ఓ కొలిక్కి తెచ్చే ప్రయత్నానికి నాంది పలుకుతూ.

ఆ రాత్రి పార్వతి చెబుతున్న మాటలూ, ఆమె పశ్చాత్తాపమూ వింటూ తన్మయుడయ్యాడు విశ్వం.

''పార్వతీ! ఎప్పుడూ మనకంటే హెచ్చు అంతస్తులో ఉన్నవాళ్లతో మనల్ని పోల్చుకుంటే మనకు మిగిలేది అసంతృప్తి, ఆ వేదనా మాత్రమే. మన కంటే తక్కువ స్థితిలో ఉన్న వాళ్లతో సరిపోల్చుకుంటే మనం వారికంటే ఎన్నోరెట్లు అధికులమనే ఆత్మ విశ్వాసం ఏర్పడుతుంది! అలా కాక నీకంటే అధికులతో నిన్ను పోల్చుకో దలిచినప్పుడు వారిలోని గుణగణాలతో నిన్ను సరిపోల్చుకో. దయా, ధర్మమూ, సంస్కారమూ, వివేకమూ వగైరా సద్గుణాలు నీ కంటే ఎక్కువగా ఇతరులలో ఉంటే వారిని చూచి అసూయ

మద్రాసు ఎగ్మూరులో ఉన్న టి. బి. ఆసుపత్రి

ఫోటో — భారద్వాజ (మద్రాసు-18)

ఎంత డబ్బుందనుకున్నావ్?'' అంది పార్వతి.

''ఆఁ! ఎంత డబ్బుంటే ఏం లాభం?'' ఈసడించింది కమల.

''ఏదేం, అలా అంటావు?''

''ఇంకెలా అనమంటావ్, పార్వతీ! మమ్మల్ని చూడు. వారికి వచ్చేది తక్కువజీతమే కావచ్చు. మేము ఆర్థికంగా హీనస్థితిలోనే ఉండవచ్చు. కానీ మా ఇద్దర్మధ్యా ఎంత అనురాగం! చెబితే అతిశయం అనుకుంటావేమోగానీ, నేమకాస్త బడలిక చెందితే చాలు, వారు గిలగిల లాడిపోతారు! ఉన్నంతలో అరచేతుల్లో పెట్టుకుని నన్ను లాలిస్తారు! ఇద్దరు పిల్లలు చాలని ఆపరేషన్ చేయించుకున్నారు! వెధవ డబ్బు! లేకుంటే ఏం? అనురాగమూ అభిమానమూ అనేవి కరువయ్యాక ఎంత ఐశ్వర్యం ఉంటే ఎందుకు?''

''ఇప్పుడు సరోజకేం తక్కువా?'' అనుమానంగా అడిగింది పార్వతి.

''నగలకు తక్కువలేదు. విలాసాలకు తక్కువలేదు.

అంతా చదివిన పార్వతికి కళ్లు బైర్లు కమ్మినట్లయ్యాయి. వేగంగా ఇంటికి వచ్చింది...

• • •

రైలుకంటే వేగంగా వెళ్లి భర్త పాదాల మీద పడి క్షమాపణ వేడుకోవాలనిపిస్తూంది పార్వతికి. అందుకే ఏ స్టేషన్‌లో ట్రెయిన్ ఆగినా విసుక్కుంటూంది. 'వెధవ రైళ్లు! ఎంత లేటుగా ఎంత నెమ్మదిగా వెళతున్నాయి? మెయిల్లో ఎక్కినా బాగుండేది!'

జాబూ, జవాబూ లేకుండా ఆదివారం రిక్షా దిగి వస్తున్న భార్యనూ, పిల్లల్నీ చూచి ఆశ్చర్య పోయాడు విశ్వం.

''ఇదేమిటి? జాబు వ్రాస్తే స్టేషన్‌కు నేను వచ్చే వాణ్నిగా?'' అన్నాడు పాప నెత్తుకుంటూ.

''నాకు ఇల్లు తెలుసుగా?'' అంది పార్వతి నవ్వుతూ.

ఇంత ప్రసన్నంగా, ఇంత త్వరలో పార్వతిని చూద్దామనుకోని విశ్వం ఆశ్చర్యంగానే చూస్తుండిపోయాడు

పడు. ఆ గుణాలలో వారి కంటే మిన్నగా ఉండాలని వారితో పోటీపడు. అప్పుడు కలిగే మానసిక తృప్తి వేరు. కానీ ఒకనాడు మురిపించి మరునాడు నరికించే ఐశ్వర్యం చూచి ఈర్ష్య పడకు. అలాటి సంపదనీకు లేదని బాధ పడకు.''

భర్త హృదయంమీద తలవాల్చి ఉన్న పార్వతికి విశ్వం మాటలు అమృతపు ధార లనిపించాయి.

''అవును మీరు చెప్పింది నిజం!'' అంది తృప్తిగా. ఆమె చెవుల్లో అన్నపూర్ణ మాటలు ప్రతిధ్వనించాయి.

''వివేకవంతుడయిన భర్త, ఆదాయానికి తగిన పరిమిత కుటుంబం, అత్తలూ, ఆడబిడ్డలూ, సాధింపులూ, బాధలూ లేని స్వర్గం...''

''అవును, ఈ స్వర్గం చాలు. నాకి స్వర్గం చాలు. భగవాన్! ఇక నేనేమీ కోరను. భగవాన్! నేనేమీకోరను!''

భర్త హృదయంలో మరింతగా ఒదిగిపోతూ మౌనంగా ప్రార్థిస్తూ, తృప్తిగా నిట్టూర్చింది పార్వతి.

★